# బీఆర్ఎస్ పాలనలో పేదలకు భరోసా



ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

పరిగి, నవంబర్ 6: తొమ్మిది సంవత్సరాల సీఎం కేసీఆర్ పాలనలో పేదలకు భరోసా కలిగిందని, ప్రతి పేద వారికి సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనం కలిగిందని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి తెలిపారు. సోమవారం పరిగి పట్టణంలోని 11వ వార్డులో ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి మాట్లాడుతూ 9 ఏళ్ల కిందటి వరకు, తెలంగాణ ఏర్పాటు జరిగిన తర్వాత గ్రామాల్లో జరిగిన అభివృద్ధి అమలైన సంక్షేమ పథకాలపై ప్రజలు బేరీజు వేసుకోవాలని సూచించారు. గతంలో గుంతల రోడ్లు దర్శనమిచ్చేవని పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భా వం తర్వాత సీఎం కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం గ్రామాలలో మౌళిక సదు పాయాలు కల్పించేందుకు విశేష కృషి చేసిందని, ఇందులో భాగంగా గ్రామపంచా యతీలు, మున్సిపాలిటీలకు నేరుగా నెలనెలా నిధులు అందించిందని చెప్పారు. తద్వారా గ్రామాలు, పట్టణాలలో అభివృద్ధి పరుగులు పెడుతున్నదని, ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ పరిగి పట్టణాభివృద్ధి అని చెప్పవచ్చున్నారు. మరోవైపు ప్రజా సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్ద పీట వేస్తూ అనేక పథకాలకు రూపకల్పన చేసి సమర్థవంతంగా అమలు చేశారని చెప్పారు. ప్రతి కుటుంబానికి ఏదో ఒక సంక్షేమ పథకం ద్వారా లబ్ది చేకూర్చిన ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ అని తెలిపారు. సంక్షేమ పథకాలు అందుకున్న ప్రతి ఒక్కరు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని దీవిస్తున్నారని, మళ్లీ రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. ప్రజలు అన్ని విషయాలు ఆలోచించి బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. పరిగిలో జరుగుతున్న చేరికలతో బీఆర్ఎస్ అఖండ విజయం ఖాయమైందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, పీఏసీఎస్ చైర్మన్ కొప్పుల శ్యాంసుందర్‌రెడ్డి, జడ్పీ మాజీ కో–ఆప్షన్ సభ్యుడు మీర్ మహమూద్‌అలీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, సీనియర్ నాయకులు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎస్.భాస్కర్, కౌన్సిలర్లు ఎదిరె కృష్ణ, మునీర్, వేముల కిరణ్, వారాల రవీంద్ర, వెంకటేశ్, బీఆర్ఎస్ నాయకులు రవికుమార్, శంకర్, శ్రీనివాస్, నయీమ్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

**ఇంటింటి ప్రచారంలో పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి**

# ఊరూరా ప్రచార హోరు..



బొంరాస్‌పేటలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బొంరాస్‌పేట, నవంబర్ 6 : మండల కేంద్రంతో పాటు గాజులకుంటతండాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సోమవారం ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి మద్దతు గా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం పేదలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఐదేండ్లల్లో ఎమ్మెల్యే చేసిన అభివృద్ధితో పాటు బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలో పొందుపరిచిన హామీల గురించి ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి నరేందర్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని నాయకులు కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రావణ్‌గౌడ్, కోఆప్షన్ సభ్యుడు ఖాజా మైనుద్దీన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లచ్చప్ప, సింగిల్‌విండో డైరెక్టర్ సుభాష్‌రావు, ఉప సర్పంచ్ పాల్గొన్నారు.

**కులకచర్ల :** మండల పరిధిలోని కామునిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ పాల మహిపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బాలయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తిరుపతయ్య, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే కులకచర్ల మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు సేరి రాంరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి బీఆర్ఎస్ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మహ్మదాబాద్:** అభివృద్ధికి అండగా నిలిచి మరోసారి పరిగిలో కొప్పుల మహేశ్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మహ్మదాబాద్, సంగాయిపల్లి, లింగాయిపల్లి, ముందలి తండాల్లో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. మండల పరిధిలోని జూలపల్లిలో సర్పంచ్ కిరణ్ కుమార్ రెడ్డి, దేశాయిపల్లిలో సర్పంచ్ రాఘవేందర్, కొలిమిక్కు తండాలో సర్పంచ్ బాలాజి కంచన్‌పల్లిలో సర్పంచ్ అంజిలయ్య, మంగంపేట్ తండాలో గీతాబాయిల ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ మండల అధ్యక్షుడు బిక్షపతి, నాయకులు రాజేశ్వర్, మాజీ ఉప సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, గోవర్ధన్‌రెడ్డి, రాజూ గౌడ్, అశోక్‌రెడ్డి, సాబేర్, కావటి సత్యం, నరేష్, బాల్‌రాజ్, శ్రీను, వెంకటయ్య పాల్గొన్నారు.


**కోస్గి :** మండల కేంద్రంలోని నాచారం గ్రామంలో జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సోమవారం ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి పట్నం నరేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. గ్రామ ప్రజలకు వాల్ స్టిక్కర్లను, కరపత్రలను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.



మహ్మదాబాద్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



కులకచర్ల: ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు సేరి రాంరెడ్డి



కోస్గి: నాచారం గ్రామంలో ...



కులకచర్ల : పుట్టపహాడ్ గ్రామంలో ప్రచారం చేస్తున్న వైస్ ఎంపీపీ రాజశేఖర్‌గౌడ్



కులకచర్ల మండలం ముజాహిద్‌పూర్‌లో కళాజాత ద్వారా బీఆర్ఎస్ ప్రచారం

## పేదల కోసం కృషి చేసిన వారికే ఓటు వేయండి : ప్రతిమారెడ్డి

దోమ, నవంబర్ 6: పేదల కోసం కృషి చేసిన వారికే ఓటును వేసి గెలిపించాలని పరిగి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి సతీమణి ప్రతిమారెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని అయినాపూర్ గ్రామంలో ఆమె గ్రామ మహి ళలు, నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి మహేష్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లేశ్, ఎంపీటీసీ విజయా ఆంజనేయులు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రుక్మయ్యగౌడ్, సీనియర్ నాయకుడు మధుసూదన్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, జనార్ధన్‌గౌడ్, మైనారిటీ నాయకులు జమీల్, ఖధీర్, జహంగీర్, బాలయ్య, గార్లపల్లి వెంకటయ్య, కావలి చంద్రయ్య తదితరలు పాల్గొన్నారు.

## సీఎం అల్పాహార పథకం ప్రారంభం



బొంరాస్‌పేట, నవంబర్ 6: మండలంలోని పూర్యానాయక్‌తండా, నాందార్‌పూర్, దుప్‌చెర్ల, సాలిండాపూర్ తదితర పాఠశాలల్లో సోమవారం సీఎం అల్పాహారం పథకాన్ని హెచ్‌ఎంలు ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎంలు మాట్లాడుతూ విద్యార్థులు ఉదయం పూట ఉపవాసంతో ఉండకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించిందని విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. హెచ్‌ఎంలు రవీందర్‌గౌడ్, మహేశ్వరప్ప, రఘునాథ్ పాల్గొన్నారు.

## పరిగిలో రెండు నామినేషన్లు దాఖలు

పరిగి, నవంబర్ 6 ః పరిగి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎమ్మెల్యే స్థానానికి సోమవారం రెండు నామినేషన్‌లు దాఖలయ్యాయి. కుమ్మరిపల్లి లాలయ్య, మారుతి కిరణ్ బూనేటిలు నామినేషన్‌లు దాఖలు చేశారు. నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి విజయకుమారికి అందజేశారు.

## నేడు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లోకి..

కోస్గి, నవంబర్ 6: రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితుడైన టీడీపీ నాయకులు డీకే రాములు బుధవారం మంత్రి మహేందర్‌రెడ్డి సమక్షంలో చేరుతున్నట్లు తెలిపారు. సోమవారం మంత్రి మహేందర్ రెడ్డి ఇంట్లో ప్రత్యేకంగా కలిసి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కొడంగల్ నియోజకర్గంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి హయాంలోనే జరిగాయని అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని పార్టీలో చేరుతున్నట్లు డీ.కే రాములు తెలిపారు. ప్రస్తుతం జరుగబోతున్న శాసనసభ ఎన్నికల్లో పట్నం నరేందర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## అనుమతులు లేనిదే నిర్మాణాలు చేపట్టరాదు

కులకచర్ల, నవంబర్ 6 : అనుమతి లేనిదే భవనాల నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటామని కులకచర్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో అనుమతి లేని ఇండ్ల యజమానులకు నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్లు నిర్మించాలంటే ముందుగా గ్రామ పంచాయతీ ద్వారా అనుమతి తీసుకోవాలని తెలిపారు. గ్రామ పంచాయతీ ద్వారా అనుమతి వచ్చిన తరువాతనే ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు



దౌల్తాబాద్, నవంబర్ 6: ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు అడిషనల్ ఎస్పీ రవీందర్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా సరిహద్దుల్లోని చంద్రకల్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఇంటర్ స్టేట్ చెక్ పోస్ట్‌ను జిల్లా అడిషనల్ ఎస్పీ తనిఖీ చేశారు. కార్యక్రమంలో పరిగి కొడంగల్ సీఐలు రాములు, రమేశ్‌కుమార్ పాల్గొన్నారు.